30807860।

# ప్రబోధ 13

అధ్యాపకులారా! విద్యార్థినులారా!

ఈ ప్రపంచమునందు సంకల్పము యొక్క శాసనాన్ని విశాలమైన హృదయముతో మనము విచారించినప్పుడే మన జీవితము శాంతి సంతోషములను అనుభవిస్తుంది. ఈ సంకల్పము యొక్క శాసనాన్ని మనము గుర్తించుకొనక ప్రవర్తించిన అనేక కష్టములకు నష్టములకు గురికావలసి వస్తుంది. శాసనాన్ని సక్రమమైన మార్గమునందు మనము వినియోగించుకున్నప్పుడే మానవునియందున్న సమస్త శక్తులను సద్వినియోగ పరచుకొనుటకు అవకాశము వుంటుంది. సంకల్పములు విరుద్ధమైన మార్గములు అవలంబించినప్పుడు కొన్ని విధములైన కష్టములు, నష్టములు, దుఃఖములు మనము ఎదుర్కొన వలసి వస్తుంది. మనము ప్రతి సంకల్పాన్ని విచారణ సల్పి కొన్ని దుష్టసంకల్పములను ప్రతిహతము చేయటానికి కొంత ప్రయత్నము చేయవలసి వస్తుంది. చేప ప్రవాహమునకు ఎదురీది ప్రమాదమునుండి తప్పించుకోటానికి ప్రయత్నము చేస్తుంది. అదే విధముగనే ప్రతికూల సంకల్పములకు విరుద్ధముగా మనము యీ శాసనాన్ని నియమించుకున్నప్పుడే ప్రమాదమునకు గురికాకుండా ప్రశాంతమైన జీవితాన్ని అనుభవింప వచ్చు.

సంకల్పమునకు మూలకారణము మన జీవితమే. జీవితమంతయు సంకల్పముల మయమే. జీవితము కాదు జగత్తంతయు సంకల్పముల మయమే. సంకల్ప వికల్పాత్మకం మనః. మనసు యొక్క ప్రభావమే మనిషిపైన ప్రపంచముపైన ప్రసరిస్తుంది. కనుక మనసు యొక్క తత్వము మనిషియందు ప్రసరింప జేస్తుంది. మనసునందున్న సంకల్పములు మంచిగాని, చెడ్డగాని మన ముఖముపైననే వాటియొక్క ప్రతిబింబములు తాండవమాడుతూ వుంటాయి. క్రోధము, ద్వేషము, అసూయ, అహంకారము, డంబము యిత్యాది దుర్గుణము లన్నియు మానవుని ముఖముపై పుండ్లవలె కనిపిస్తూ వుంటాయి. సహనము, సానుభూతి, ప్రేమ, దయ, కరుణ యిత్యాది గుణములు వుండినప్పుడు వాని యొక్క ముఖము ప్రశాంతమై, ప్రకాశవంతమై ఆకర్షణీయముగా వుంటుంది. కనుక మంచి చెడ్డలన్నియు సూక్ష్మస్వరూపమైన మనసు నుండి, స్థూలమైన ముఖముపై ప్రతిబింబిస్తూ వుంటాయి. మన ముఖము ఒక గ్రామఫోను ప్లేటు వంటిది. గ్రామఫోను ప్లేటు చూస్తే మనకు పదములు యేమాత్రము కనుపించవు. వినిపించును. అదే విధముగనే మన హృదయమునందు చేరిన మంచి చెడ్డ సంకల్పములు గ్రామఫోను ప్లేటులో వినిపించినట్లుగా మన ముఖమునందు కనుపిస్తుంటాయి. కనుక మన సంకల్పములను సక్రమమైన విగా పెంచుకున్నప్పుడే మన జీవితము సార్థకమగుటకు అవకాశము వుంటుంది.

308078602

సంకల్పములు అనేకరకములుగా మనలో ఆవిర్భవిస్తూ వుంటాయి కానీ వానిని నిత్యానిత్యవిషయ పరిశీలనచేతను, విజ్ఞాన విచక్షణల చేతను విచారణసలిపి ఏది నా భవిష్యత్తుకు ఉత్తమమైనది, ఏది నా గౌరవ మర్యాదలను కాపాడేటువంటిది, ఏది మానవత్వాన్ని నిలిపేది అని విచారణ సల్పి దానికి అనుకూలమైన సంకల్పములనే మనము అభివృద్ధిపరచుకోవాలి. ప్రతికూలమైన సంకల్పములను ప్రతిహతము చెయ్యాలి. వాటిని దూరము చేసుకోటానికి తగిన కృషి చెయ్యాలి. ఈ విధముగా కాకుండా మనము సంకల్పాలను గోప్యముగా దాచుకోటానికి ప్రయత్నించినప్పుడు మరింత ప్రమాదకరమైన స్థాయికి గానిపోతుంది. ప్రతి సంకల్పాన్ని హతము చెయ్యటమో లేక నిర్మూలము చేయటమో లేక వచ్చిన సంకల్పాన్ని విరుద్ధమైన పవిత్రసంకల్పాన్ని అభివృద్ధి పరచటమో మనము చేయవలసి వస్తుంది. మీరు చూచి వుంటారు లేక పుస్తకాలలో చదివి వుంటారు. నిప్పుకోడి అని. నిప్పుకోడి ఎడారి ప్రదేశాలలో వుంటుంది. ఇది చాలా ఎత్తైనది. దగ్గర దగ్గర పది అడుగుల ఎత్తువరకు వుంటుంది. నిప్పుకోడి వేటాడవచ్చిన వేటకాండ్రను చూచి తనమూతిని ఇసుకలో పెట్టుకొని 'నన్నెవరు చూడలేదులే' అనుకుంటుంది. కాని వేటకాండ్రువచ్చి ఆనిప్పుకోడిని హతం చేస్తారు. అదే విధముగనే మనము మనలో వున్న దుష్టసంకల్పములను మూసిపెట్టుకొనుటకు ప్రయత్నము చేస్తే మన ముఖము యీ సంకల్ప స్వరూపాన్ని నిరూపిస్తుంది. తద్వారా కొంత హాని కలగటానికి అవకాశము వుంటుంది. కనుక సంకల్పాలను మనము మూసిపెట్టుకోకూడదు, ప్రకటించను కూడదు. సంకల్పాన్ని ప్రకటిస్తే మన గౌరవానికి భంగము కలుగుతుంది. గౌరవము అగౌరవముగా మారుతుంది. మూసిపెట్టుకుంటె అవి విత్తనములవలె సమయసందర్భాలను పురస్కరించుకొని మొక్కలవలె పైకి వచ్చి ప్రమాదాన్ని కల్పిస్తూ వుంటాయి. కనుకనే మనము ప్రకటించటానికి గాని, మరుగు చేసుకోటానికి గాని యేమాత్రము ప్రయత్నించకూడదు. వాటిని నిర్మూలము గావించాలి. అప్పుడే సంకల్పము యొక్క ప్రభావాన్ని మనము సరైన మార్గములో అనుభవించినవారమౌతాము. ఇంతే కాకుండా యీ సంకల్పము యెలాంటిదంటే ముఖమనే నోటీసు బోర్డుమీద అది నిరూపితమవుతుంది.

ఎవరైనా విచారంగా వున్నప్పుడు, నీవు చాలా విచారంగా వున్నట్లున్నావే, ఎందుకు యీనాడు యీరకంగా వున్నావు. నీ ముఖము ఒకరకముగా వుందే అని మనమే హెచ్చరిస్తూ వుంటున్నాము. కారణమేమిటి? తనలో వున్న మంచి చెడ్డలు ముఖముపై ప్రతిబింబిస్తూ వుంటాయి. కనుక మానవత్వములో వుండిన ప్రధానమైన రహస్యము యేమంటే స్థూలశరీరమునందు మనస్సు సూక్ష్మముగా వుంటుంది. సూక్ష్మస్వరూపమైన మనసును ప్రత్యక్ష స్వరూపంగా మన ముఖము ప్రకటిస్తుంది. ఈ రెండింటి యొక్క అవినా

308078603

భావ సంబంధాన్ని మనము గుర్తించుకోటానికి ప్రయత్నం చేయాలి. కనుక మనము మనము, మన హృదయము రెండు ఒక్కటే. వేరు వేరు కాదు. సంకల్పాలను కొంతవరకు సత్సంకల్పాలుగా అభివృద్ధిపరచుకోటానికి తగిన కృషి చెయ్యాలి. ఆవిధముగా కృషి చేసినప్పుడే మానవ జీవితము శాంతిని అనుభవిస్తుంది. మనలో వచ్చే సంకల్పాలను దినదినము అరికట్టుకుంటూ పోవటంచేత క్రమక్రమేణా అనారోగ్యానికి గురైపోతున్నాము. ఇంకొక చిన్నవిషయము. మనము ఎవరినో ఒకరిని చెడ్డగా తలుస్తాము. వారు చెడిపోవాలని, మనకంటె ఉన్నతస్థాయికి రాకుండా వుండాలని, వారు Third class లో pass కావాలని, నేను 1st class లో pass కావాలని, నాకంటె వారు చాలా యిదిగా వున్నారు అనే అసూయా భావాలు రావచ్చును. ఇతరుల చెడ్డ కోరి మనము ఎన్నో దుర్భావములు చేయవచ్చును. మనము సంకల్పించిన దుష్టభావములు యితరులపైన కొంతవరకు మాత్రమే పని చేస్తాయి. వారిని చెడుపవచ్చును. కానీ అవే తిరిగి మనకు ఎదురు అస్త్రముగా బయలుదేరి మనలను కొంతవరకు చెడపటానికి పూనుకుంటాయి.

ఒక చిన్న ఉదాహరణ. కౌరవులు ధర్మమూర్తులైన పాండవులపైన కక్షను సాధించటానికి ప్రయత్నించారు. నిరంతరము దుష్టభావముల చేత వారిని హింసించటానికి ప్రయత్నించారు. కానీ వారి భావములన్నియు పాండవులపైన కొంతవరకు పని చేసినాయి. క్రమక్రమేణా వారి దుష్టభావములు వారికే ఎదురు తిరిగి అనేకవిధములుగా అధఃపతనము చేస్తూ వచ్చాయి. కనుక ఎవ్వరిపైన మనము దుష్టభావములు పెట్టుకోకూడదు. ఎవరినీ తూలనాడటం మంచిది కాదు. అసూయా భావము మరింత చెడ్డది. ఇలాంటి దుష్టభావములు మన హృదయములో చేరకుండా చూచుకోటానికి ప్రయత్నించినప్పుడు మన జీవితము స్వచ్ఛమైనదై, పవిత్రమైనదై, ప్రశాంతవంతమై, ఆదర్శవంతమైనదిగా అనుభవించుకోవచ్చు. కనుకనే జీవితములో మన సంకల్పములను సరైన రీతిగా అభివృద్ధి పరచుకోటానికి ప్రయత్నించాలి. వస్త్రమంతా దారముల మయమైనట్లుగా జీవితమంతా సంకల్పముల మయము. స్వప్నమునందు కూడా సంకల్పములు వుంటుంటాయి. ఎప్పుడు యీసంకల్పాలు వుండవు. నిద్రయందు మాత్రమే. నిద్రయందు దేహమూ వుండదు. ప్రపంచమూ వుండదు. దుఃఖమూ వుండదు. కనుకనే సంకల్పములు మనయందేనాడు నిర్మూలనము చేసుకొందుమో ఆనాడే మన జీవితము ప్రశాంతముగా వుంటుంది.

మీలో అనేకమందికి తెలుసు తులసీదాసు. ఇతడు ఉత్తర దేశీయుడు. తులసీదాస్ తండ్రిపేరు మీకెవరికైనా తెలుసునా? ఆత్మారామ్ దూబే. తల్లిపేరు తులసి. తులసి, ఆత్మారామ్ దూబే దంపతులకు పుట్టినవాడు తులసీదాసు. ఈ తులసీదాసు 1493 వ సంవత్సరము శ్రావణ శుద్ధ సప్తమి రోజు పుట్టాడు. సామాన్యంగా ప్రతిబిడ్డ పుట్టిన

తక్షణమే యేడుస్తుంది. దానికి ఆధ్యాత్మికముగా ఒక అర్థము, వైజ్ఞానికముగా ఒక అర్థము వున్నాయి.

తల్లి గర్భాన నుండి పుట్టిన క్షణాంబె
కెవ్వు కెవ్వున ఏడ్చెదరు నవ్వకుండ
ఏడ్పు టేలకో తెల్పెదిపుడు మీకు
దిన దినమ్మును తెలిపెడి తెరగు చూడ

అనగా మన జీవితము చాలా కష్టములతో, నష్టములతో, దుఃఖములతో, విచారములతో కూడినదని ముందుగా మనకు తెలుస్తుంది. కనుక ముందు రాబోయే దుఃఖములకు, విచారములకు సూచనగా తాను ప్రారంభములోనే యేడుస్తాడని యిది ఒక ఆధ్యాత్మిక అర్థము. తల్లిగర్భమునందుండి నప్పుడు యీ బిడ్డ దశేంద్రియములందు నీరు నిండి వుంటుంది. బిడ్డ నీటితో నిండి వుంటుంది. ఈ బిడ్డ చుట్టూ, లోపల, సర్వత్ర నీరు వుంటుంది. పుట్టిన తక్షణమే ఆ బిడ్డ యేడ్వటంలో ఒక విధమైన అంతరార్థం వుంది. ఇది భగవత్ సృష్టి యొక్క రహస్యము. ముక్కులు కన్నులు, చెవులు, నోరు యీ అన్ని యింద్రియములందు నీరు నిండుకోటం చేత, ఏడ్వటం వల్ల అదంతా clear అయిపోయి ఉచ్ఛ్వాస నిశ్వాసములు ప్రారంభమవుతాయి. ఆ విధముగా ఏడ్వని బిడ్డని నర్సులు కాళ్లు పట్టుకొని, తల క్రిందకు పెట్టి చల్లని నీళ్లతో కొడతారు. అప్పుడు ఆ బిడ్డ యేడుస్తుంది. ఈ ఏడ్చినప్పుడు సక్రమముగా రక్తము ప్రసరించి ఉచ్ఛ్వాస నిశ్వాసములు ప్రారంభమవుతాయి. దేహము చక్కగా ఆరోగ్యముగా వుంటుంది. ఉచ్ఛ్వాస నిశ్వాసములు ప్రారంభము కాక, రక్తము ప్రసరించకుండా పోటం చేత body నీలంగా మారిపోతుంది. బయటకు వచ్చిన తక్షణమే ఆ బిడ్డ యొక్క ఆరోగ్యానికి, జీవితానికి కూడ ప్రమాదము యేర్పడుతుంది. కనుకనే పుట్టిన తక్షణమే యేడ్వటం ప్రతి బిడ్డకు సహజము. అయితే యీ తులసీదాసు పుట్టిన తక్షణమే యేడవలేదు. ఏడవక పోవటం చేత అక్కడున్న అమ్మలక్కలు అయ్యో యేమిటో యీ బిడ్డ పుట్టిన తక్షణమే యేడ్వాలి. ఇది సరైన జననము కాదు. ఏదో దోషాలు వుంటుంటాయి. ఏ దయ్యం బిడ్డనో, పెడ బిడ్డనో, పిశాచ బిడ్డనో అనుకొని అనేక రకాలుగా మాటలు ప్రారంభించారు. దానికి తగినట్లుగా ఆనాడు రాత్రి తులసికి తీవ్రమైన జ్వరము పట్టుకుంది. ఇది అలసట వల్ల వచ్చిందేమో అనుకొని ఆడవాళ్లు యేదో అదీయిదీ మందు ఇచ్చారు కాని నయము కాలేదు. రెండవ రోజు మరింత ప్రమాద స్థితికి వచ్చింది. నాల్గవ దినము ఏకాదశినాడు తల్లి మరణించింది.

తులసి మరణించేటప్పటికి యీ బిడ్డను చూసుకునేవారు లేక పోయారు. అందువల్ల యీ బిడ్డను ప్రక్కయింటిలో ఆమెకు యిచ్చారు. ఆమెను సాకమన్నారు.

308078605

బిడ్డకు ఐదు సంవత్సరములు వచ్చిన తరువాత ఆమె మరణించింది. అందువల్ల ఆగ్రామస్థులు కొంతమంది చేరి అదే గ్రామములోపల రామస్వామ్యాశ్రమములో చేర్చారు ఆ బిడ్డను. ఆ ఆశ్రమ యజమాని నరహరిదాసు. ఈ ఐదు సంవత్సరముల బిడ్డను అతనికి అప్పజెప్పారు. ఆయన యీ బిడ్డను చాలా ప్రేమతో పెంచుకొని, ఒక అధ్యాపకుని పెట్టి చదువు చెప్పించటానికి ప్రారంభించాడు. సాయంకాలము వచ్చే భక్తాదులకు రామాయణాన్ని చెబుతూవుండటం ఆ ఆశ్రమములో పద్ధతి. ఆసమయంలో యీపిల్లవాడు అక్కడపోయి కూర్చొని యీరామ కథను చక్కగా వింటూ క్రమక్రమేణా పాడుకుంటూ వుండేవాడు.

ఒకనాడు యీపిల్లవాడు రూములో సుస్వరముతో రామాయణం చక్కగా పాడుతుంటే బయటినుండి విని తనలో తాను ఆనందించాడు. పిల్లలు యేదో పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుకోటం కాలానుగుణ్యముగా జరుగుతుంది. కానీ యీపిల్లవాడు వేరే మాటలలో యేమాత్రము ప్రవేశించలేదు. నిరంతరము రామ చింతన చేస్తూ, రామునిపై పాటలు పాడుకుంటూ, శ్లోకాలు అల్లుకుంటూ వుండేవాడు. ఆశ్రమములో నరహరిదాసు ఒక్కొక్కరికి ఒక్కొక్క పని యిచ్చాడు. ఈ పిల్లవానికి రామబోలా అని పేరుపెట్టాడు. 'నాయనా యీ తులసి మొక్కలకంతా నీరు పోసి చూసుకుంటూ వుండు' అన్నాడు. రామ బోలా ఆతులసి మొక్కలను ప్రాణసమానముగా చూచుకుంటూ వచ్చాడు. నీరు పోయుటం, ఎరువు వేయటము, ఎండిపోయిన కొమ్మలు తీసివేయటము, ఎండిపోయిన ఆకులు తీసివేయటము, ఆతులసిని పరిశుద్ధముగా పెట్టటం చేస్తూ వచ్చాడు. చదువుకునే సమయములో చదువుకోటం, మిగతా కాలము వ్యర్థము చేయకుండా ఆ తులసి వనములో సేవ చేస్తూ వచ్చాడు. కాలక్షేపానికి వచ్చే వారంతా యీ పిల్లవాడు చేస్తున్నదంతా చూచి, తులసికి సేవ చేస్తున్నాడని తులసిదాసు అని అతనికి పేరు పెట్టారు. ఇది పెట్టిన పేరుకాదు. ప్రజలనుండి పుట్టిన పేరు. ఈ పేరే ప్రఖ్యాతి గాంచింది. ఈ విధముగా తాను సేవ చేసుకుంటూ, ఒంటరిగా వున్నప్పుడు గురువుగారు చెప్పిన రామాయణ విషయాన్నంతా పాటలుగాను, శ్లోకాలుగాను అల్లుకుంటూ అభివృద్ధి పరచుకున్నాడు. ఈవిధముగా వ్రాసినదే రామచరిత మానస్. ఈవిధముగా రామాయణాన్ని చక్కగా పాడుకుంటూ వచ్చాడు. ఇరవైరెండు సంవత్సరములైంది. పిల్లవాడు సద్గుణవంతుడు. సదాచార పరుడు. రూపవంతుడు. అదే గ్రామములో ఒక బీద బ్రాహ్మణుడు వున్నాడు. ఈ నరహరి దాసును 'స్వామి మాకు యేకైక పుత్రిక వుంది. ఆ అమ్మాయినిచ్చి యితనికి పెండ్లిచేయాలని ఆలోచిస్తున్నాము. మీ అభిప్రాయమేమిటి?' అని ప్రశ్నించాడు. నాయనా యిది కూడ చాలామంచిది. లోకములో దేశకాల పాత్రలననుసరించి కాల కర్మ కారణ కర్తవ్యాలను పురస్కరించుకొని ఆసమయములో వారికి ఒక బాధ్యత అందిం

చటం మంచిదని నరహరిదాసు ఆ అబ్బాయిని విచారించి చెబుతూవున్నాడు.

రెండవరోజు అబ్బాయిదగ్గరకు వచ్చాడు. 'నాయనా! రాంబోలా నీకు పెండ్లి చేయాలనుకుంటున్నాను. నీకిష్టమేనా' అన్నాడు. ఈ కాలం పిల్లలు అబ్బబ్బ నాకు పెండ్లి వద్దు అంటారు. నోటితో వద్దంటారు గాని మనసులో యెంతో ఆశగా వుంటుంటారు. ఇది సహజము. ఆనాడు రాంబోలా కూడా నాకు పెండ్లివద్దు స్వామి, నేను యీవిధముగానే వుంటాను. నా జీవితం రామసేవలోనే అంకితం కానివ్వండి' అని చెబుతూ వచ్చాడు. నరహరి దాసు కనిపెట్టాడు. 'ఇదేదో వారు నోటితో చెప్పవచ్చును. మనసులో వారు అరికట్టుకోలేరు. ఇది కలియుగము. ఈ విధముగా జీవించటానికి సాధ్యము కాదని నిర్ణయం చేసుకొని అగ్రా మంలో వొకరికి మాటయిచ్చాడు. ఒక ముహూర్తాన్ని నిర్ణయం చేశాడు. ఈ రాంబోలా చాలా బాధపడ్డాడు పాపం. నాకు పెండ్లి వద్దు నేను రామసేవ చేయలేకుండా పోతాను. తులసిసేవ చేయలేకుండా పోతాను. ఈ బాధ్యత నాకెందుకు నాకు వద్దని కాళ్ళు పట్టుకుని అడుక్కున్నాడు కాని గురువు వినలేదు. తన బాధ్యతను నెరవేర్చుకున్నాడు.

పూర్వము పెండ్లి వద్దన్న రాంబోలా, పెండ్లయిన తక్షణమే క్షణ మైనా ఆమెను వదలి వుండేవాడు కాదు. ఈ హిస్టీరియా ప్రారంభమై పోయింది. ఇది చూచాడు నరహరి దాసు. మాయయిది భగవంతుని యొక్క లీల అనుకున్నాడు. ఈ విధమైన జీవితాలు యీ విధముగా నడుపుకోటము సహజమే. నాయొక్క బాధ్యతను నెరవేర్చుకున్నానని తనలో తాను అనుకున్నాడు. అప్పటినుండి ఆమె వంటింట్లోకి పోతే వంటింట్లో కూర్చోటం, బయట కు పోతే బయటకు పోటం రెండు దేహములు ఒక్క ప్రాణంగా చూసుకుంటూ వస్తున్నాడు యీ రాంబోలా. ఈ విధముగా రెండు సంవత్సరములు అయిపోయింది. ఒకే గ్రామంలో వుండిన యీ బిడ్డను పుట్టినింటికి కూడా పంపడు పాపం. తల్లికేమైనా యిష్టం వుంటే యిక్కడికే వచ్చి చూసి పోవలసిందే. ఒంటరిగా మాట్లాడటానికి వీలులేదు. ఈయన ప్రక్కనే వుండా లి. ఈ విధమైన చర్యలు చూచి భార్యకు విసుగు పుట్టి పోయింది.

ఒకనాటి రాత్రి ఎవరో దగ్గర బంధువులు మరణించినట్లు వార్త వచ్చింది. అప్పుడే రాంబోలా 'నేను సాయంకాలము 5 గంటలకు పోయి 6 గంటల లోపలే వచ్చేస్తాను' అని చెప్పి పోయినాడు. ఆ అమ్మాయి యిదే సమయమనుకొంది. ఈ గంటలో పల తల్లిగారింటికి పోయి ఒకతూరి తల్లిని తండ్రిని అందరిని చూచుకొని వస్తానని ఆమె తలుపును తాళంవేసి ప్రక్కింటామెకు తాళం చెవి యిచ్చి 'అమ్మా ఆయన వస్తే తాళం చెవి యివ్వండి నేను త్వరలోనే వస్తాను. పుట్టింటికి పోయిందని చెప్పండి' అని చెప్పి ఆమె వెళ్ళింది. ఇంతలో పెద్దగాలివాన వచ్చింది. కుంభ వర్షము కురుస్తున్నాది. ఆమె రావ

308078607

టానికి వీలు లేక పోయింది పాపం. ఈ వాన నిలిచిన తరువాత పోదాం పోదాం అనుకుంటూ వుంది. ఈ పిచ్చి మనిషి వానలోనే వచ్చేసాడు. అక్కడ పోయిన పని జరిగిందో లేదో తిరిగి వెనుకకు తిరిగి వచ్చి తలుపు చూస్తే బీగం వేసి వుంది. ఎక్కడను పోయింది అనుకుంటూ వుంటే ప్రక్కింటామె వచ్చి తాళం చెవి యిచ్చింది. పూర్వకాలములో ఏడుగంటలకే భుజించి, దీపలు తీసి ఎవరికి వారు నిద్రించేవారు. ఆనాడు కరెంటు దీపాలు కాదు. ప్రకృతి అంతా నిద్రిస్తూ వుంది. రాత్రి పది గంటలకు అత్తగారింటికి పోయి తలుపు కొట్టాడు. పెద్ద కుంభ వర్షము. బట్టలంతా తడిసి నీరు కారిపోతున్నాయి. వణికి పోతున్నాడు. అలాంటి పరిస్థితిలో తలుపు కొట్టేటప్పటికి అత్తగారు లేచింది. ఆ అమ్మాయి కనిపెట్టింది. ఈ సమయములో యింకెవరు వస్తారు. యీ పిచ్చిమనిషే వచ్చివుంటాడు. నీవు పోవద్దు తల్లీ అని ఆమె వచ్చి తలుపు తెరచి చూచింది. ఇతనే. ఆమెకు చిరాకు పుట్టి పోయింది. మలమూత్ర దుర్గంధ రక్త మాంసముల తో కూడిన యీ దేహముపై వున్న అభిమానము, మోహము రామునిపై పెట్ట కూడదా. నీవును నీ జన్మను తరించి వుండేవి కదా. తుచ్ఛమైన యీ దేహ భ్రాంతి తో యిన్ని కష్టాలకు గురైపోతున్నావు. పూర్వము యింటలో రామచరితాన్ని చింతించేవాడవు. రామభజనలు, రామకీర్తనలు పాడే వాడవు. ఈ నాడు నా వల్ల రామ చరితాన్ని దూరము చేసుకుంటున్నావు. ఛీ! ఛీ! యీ దేహ భ్రాంతి, దేహ మోహము వుండే దాని కంటె రామమోహాన్ని పెంచుకుంటే యెంత నీవు తరించి వుండే వాడవు! అని కఠినముగా చెప్పింది. ఆమెకు నిద్రాభంగమైంది. ఈ రెండేండ్లనుండి చాలా బాధలు పడి పోయింది. అందు వల్ల మనసు నుండి కఠినముగా వచ్చాయి. ఆ మాటలు తులసీదాసు హృదయానికి ములుల వలె నాటుకొని పోయాయి. తక్షణమే ఆ వర్షములోనే వెనుకకు తిరిగి రాత్రికి రాత్రే ప్రయాగ చేరుకున్నాడు. ఆనాటితో భార్యా భర్తలకు వియోగము జరిగి పోయింది.

ఈ సూటైన మాటలు తన హృదయానికి నాటుకోటము చేత మనసు పరివర్తన చెంది రాముని వైపు మనసు మారిపోయింది. ఒక్కొక్క సమయములో మనిషి యొక్క ప్రభావము, సంకల్పము యొక్క పటుత్వము దాని యొక్క శక్తి సామర్థ్యములు చాలా కఠినముగా వుంటుంటాయి. ప్రయాగలో తన జీవితము ప్రశాంతముగా వుండదని అక్కడనుండి చిత్రకూట పర్వతానికి చేరాడు. ఆ చిత్రకూట పర్వతము మధ్యప్రదేశ్ కు, ఉత్తర ప్రదేశ్ కు మధ్య వుంటుంది. ఈ చిత్రకూట పర్వతముపై రామ చింతన చేసుకుంటూ రామ భజన చేసుకుంటూ వున్నాడు.

ఒకనాడు రామ జన్మదినము వచ్చింది. ఆనాడు తాను రామ పూజ పరిపూర్ణ శరణాగతి చేసుకోవాలనుకున్నాడు. రాములకు షోడశోపచారములు

308078608

చేయాలని గంధము తీస్తున్నాడు. ఆసమయములో ఒకరామచిలుక 'తులసీదాసు! నీవుయేమి చేస్తున్నావు?' అని పలికింది. అటు యిటు తిరిగాడు. క్రింద యిద్దరు పిల్లలున్నారు. 'సరే ఏదో నా భ్రమనే నాలో వున్న సంకల్పములయొక్క ప్రతి బింబాలే యీవిధముగా వినుపిస్తున్నాయని, 'నాయనా! మీరెవరు' అన్నాడు. 'మేమూ యీ అడవిలో పశువులు కాయటానికి వచ్చాము.' తాతా యీ గంధము ఎవరి కోసము' అన్నారు. 'రామచంద్రుని కోసం నాయనా' అన్నాడు. 'మాకు కొంచెం యిస్తావా?' అడిగారు యీపిల్లలు. 'ఇవ్వటానికి వీలులేదు. ఇదికేవలము రామచంద్రునికి మాత్రమే తీస్తున్నాను' అన్నాడు. అంతలోపల పక్షి మరొక పలుకు పలికింది. 'తులసీదాసు ఆపిల్లలు ఎవరనుకున్నావు! రామ లక్ష్మణులు. నేను హనుమంతుడను' అని చెప్పి యెళ్ళిన ఎగిరి పోయింది. ఇంతలోపలనే యితను రామలక్ష్మణులా అని కళ్ళుమూసు కున్నాడు. ఆ పిల్లలు అక్కడున్న గంధాన్ని తులసీదాసు నొసటికి రాసారు. వాళ్ళు కూడా అంతర్ధానమై పోయారు. అనగా దీని యొక్క అంతరార్థము యేమంటే పూర్వము వుండిన అపవిత్రమైన సంకల్పములు, మోహ సంకల్పములు, ప్రభావంతమైన ప్రకృతి సంకల్పములు, ఆదుర్గంధము లంతా యీనాటి నుండి పోయి సుగంధమైన భావములు నీలో ప్రవేశించుగాక అని అనుగ్ర హాన్ని యీవిధముగా అందించారు. అప్పటినుండి రామచరితాన్ని రాసుకుంటూ వచ్చాడు మొట్టమొదట వ్రాసినది.

శ్రీరామచంద్ర, కృపాళ భజమన హారణ భవ భయ దారుణామ్
నవకంజలోచన కంజముఖ కరకంజ పదపంక జారుణామ్.

ఓ రామచంద్రా! నీయొక్క కన్నులు పరిపక్వమైన కమలముల యొక్క మొగ్గలవలె వుంటున్నాయి నీముఖము విచ్చిన కమలము వలె వుంటున్నది. నీ చేతులు, పాదములు కమలరేఖలవలె వుంటు న్నాయి. నీ అందాన్ని చూస్తే యీలోకాన్ని యేమాత్రము ఆశించము కదా. కోటిమన్మథులైనా నీ కాలిగోటికి సరిరారు రామా అని వర్ణించాడు. ఈ పాటనే ఆనాటికీ, నేటికి ఉత్తరప్రదేశము లో యేసమావేశములు, ఏ మంగళకార్యములు జరిగినా దీనిని ఒక ప్రార్థనగా వినియోగిం చుకుంటున్నారు.

ఆవిధముగా తులసీదాసు అప్పటినుండి క్రమక్రమేణా ప్రాపంచికమైన సంబంధబాంధవ్యాలకు దూరమైపోయి, భగవంతుని బంధనలో తాను అనుభవిస్తూ వచ్చాడు. మహనీయుల చరిత్రలు యీవిధముగా యిట్టివి, అట్టివి అని వర్ణిం చుటకు వీలుకానివి. అన్నియు సంకల్పముల యొక్క ప్రభావమువే. ఈ మనస్సు సంక ల్పముల యొక్క చేరికనే. ఈ మనస్సు జగత్తును సృష్టిస్తుంది. జగత్తును మాయ చేస్తుంది.

308078609

మనస్సుచేత జగము మరి ఉద్భవించును
మనస్సు చేత జగము మాయమౌను
మనస్సు చేత ధర్మార్థకామ మోక్షంబు చెలరేగు
మనస్సు చేత యోగ సిద్ధి లభియించు.

ఈ యోగ పద్ధతులను గాని, జగత్ప్రభావమునకు గాని, జగత్ సృష్టికి గాని, జగత్తు యొక్క నాశనమునకు గాని అంతటను మనస్సే కారణము. మనస్సు యొక్క ప్రభావము ఈ విధముగా తులసీ దాసు వర్ణించి మానవుని యొక్క జీవితము మనస్సు యొక్క స్వరూపమే అన్నాడు. మనస్సనగా మాటల యొక్క ప్రభావమే అన్నాడు. మాటలు సంకల్పముల యొక్క ప్రత్యక్ష స్వరూపాలు. ఈ విధముగా చూసుకుంటూ పోతే మనస్సే మన మాటలకాధారం. ఒక చిన్న ఉదాహరణము,

ఎవరైనా వచ్చి ఏ పిచ్చిమనిషి, వట్టి మూర్ఖురాలవు, నీవు వికారస్వరూపిణివి' అని అనేక రకాలుగా నిన్ను తిట్టినప్పుడు నీకు ఎంత కోపం వస్తుంది. ఈ కోపానికి మాటలే కారణము. మాటలకు సంకల్పములే కారణము. ఇంకెవరైనా వచ్చి 'అమ్మా నీవు ధర్మ స్వరూపిణివి, నీవు ప్రేమ స్వరూపిణివి, చాలా త్యాగస్వరూపిణివి అని వర్ణించి అనేక విధములుగా స్తుతి చేసిన యెంతో ఆనందముగా ఉబ్బిపోతావు. దీనికి మాటలే కారణము. మనిష్షిని ఆనందములో ముంచటానికి గాని, దుఃఖములో ముంచటానికి గాని యీ సత్సంకల్పములు, దుస్సంకల్పములే కారణము. కనుక సంకల్పమయమే మన జీవితము. ఈ సంకల్పములను సరైన రీతిలో మనము వుంచుకున్నప్పుడే శాంతి జీవితాన్ని ఆదర్శ జీవితాన్ని అనుభవించగలము.

ఈ వయస్సులో అనేక వికార సంకల్పములు రావచ్చు. ఆహారవిహారముల చేత ఆ సంకల్పములు రావచ్చు. నీ స్వప్రయత్నము చేత దానిని అరికట్టటానికి ప్రయత్నించాలి. దుర్గంధము యింటిలో వున్నప్పుడు మనము యేమి చేస్తాము సుగంధాన్ని అభివృద్ధి పరచుకుంటాము. సాంబ్రాణి పొగ వేస్తాము. లేదా ఊదొత్తులు పెడతాము. చక్కగా వాసన వచ్చేటట్లు చేస్తాము. అదే రీతిగనే నీ యొక్క హృదయములో పలు కొన్ని విధములైన దుస్సంకల్పములు వస్తే తక్షణమే దానిని యేమాత్రము వెక్కచేయక సత్సంకల్పాన్ని అభివృద్ధి చేయటానికి ప్రయత్నించాలి. వచ్చిన దుష్టసంకల్పాన్ని మనము క్రియారూపములో పెట్టరాదు. అది చాలా పొరపాటు. ఆ విధముగా పెట్టటము చేత మానవుడు చాలా వుద్రేకుడై పిచ్చివానిగా తయారై పోతున్నాడు. ఉద్రేక సమయములో రక్తమంతా వుడుకెక్కి పోతుంది. Blood cells కొన్ని puncture అయిపోతాయి.

308078610

తద్వారా నరముల బలహీనత యేర్పడుతుంది. ఈ నరముల బలహీనతవల్ల అనేక వికారాలు బయలుదేరుతాయి. చిన్నదానికి పెద్దదానికి tensions తద్వారా blood pressure diabetes యిలాంటి వ్యాధులు వస్తాయి. ఈ వ్యాధులు మాత్రమే కాకుండా తలకూడ చెడిపోతుంది. ఒక్కొక్క సమయములో తలలోపలి blood cells పగిలి hamerage కూడావస్తుంది. కనుక యీ సంకల్పముల వల్ల హాని కలుగుతుంది.

కనుక దుష్టసంకల్పములను మనము సాధ్యమైనంత వరకు అరికట్టుకోటం యిదే నిజమైన human value. ఇదే నిజమైన మానవతా విలువ. దీనినే మనం పెంచుకోటానికి ప్రయత్నం చేసుకోవాలి. దీనితోపాటు మన చదువు, సంధ్యలు ప్రవర్తనలు, సంకల్పానికి అనుగుణంగా పోయినప్పుడే మన జీవితము ప్రశాంత జీవితముగా వుంటుంది. కేవలము చదివినంత మాత్రమున ఆదర్శ జీవితాన్ని అనుభవిస్తామని మనము నమ్మకూడదు. చదువులు చదివిన వాళ్లు యెంత మందిలేరు. లోకములో గొప్ప గొప్ప సైంటిస్టులంతా వున్నారు. గొప్పగొప్ప scholars అంతా వున్నారు. వాల్మీకి, వ్యాసుడు వంటి పండితులు, ఋషులు వున్నారు. వారంతా యీసంకల్పాలను పవిత్రముగా పెట్టుకోటం చేతనే తమ శక్తిని సద్వినియోగము చేసుకుంటూ వచ్చారు. అదే సంకల్పాన్ని దుష్టమార్గములో ప్రవేశపెట్టినప్పుడు విశ్వామిత్రుడు, ధృతరాష్ట్రుడు లోకానికి విరుద్ధ మార్గం కల్పిస్తూ వచ్చారు. కనుక చదువులలో వచ్చేది కాదు. చదువుకు, సంస్కారమునకు చాలా తేడావుంది. చదువును సంస్కారానికి చాలా తేడావుంది. నిత్యజీవితములో ప్రయత్నపూర్వకముగా, మన ప్రవర్తన ద్వారా సంస్కారములను అభివృద్ధి పరచుకోవలసివస్తుంది. కనుక సంస్కారాన్ని అభివృద్ధి పరచుకోటానికి గాని, దానిని క్షీణింప చేసుకోటానికి గాని మనమే కర్తలు. మనమే భోక్తలు. సరైన సంకల్పాలు మనము అభివృద్ధి పరచుకుంటే అదృష్టం మన చేతిలోనే వుంటుంది. అదృష్టం, అదృష్టం అని అదృష్టాన్ని వెదకటానికి ప్రయత్నం చేయకూడదు. ఇది నా దురదృష్టం దురదృష్టం అని జడప్రాయుడవుకా కూడదు. మన సంకల్పాన్ని సరైన మార్గములో పెట్టుకుంటే అదృష్టము దురదృష్టము మన చేతిలో వుంది. మీ దురదృష్టాన్ని తొక్కివేయవచ్చును. అదృష్టాన్ని పెంచుకోవచ్చును. ఈ రెండును మానవుని యొక్క సంకల్పముల చేత యేర్పడినవి కనుక సంకల్పాలను సరైన సంకల్పాలుగా పెట్టుకోండి. సంకల్పముల యొక్క ప్రభావాన్ని మనము క్షణాక్షణము విచారణ చెయ్యాలి. ఒక్క సంకల్పము యేదైనా వస్తే తక్షణము హృకార్యరూపములోనికి దిగకూడదు. ఇది మంచిదా చెడ్డదా అని యోచన చెయ్యి. ఇది నాకు మంచి పేరు తెస్తుందా చెడ్డ పేరు తెస్తుందా కీర్తిప్రతిష్టలను పోషిస్తుందా, త్రుంచివేస్తుందా? నేను సమాజములో మానవునిగా జీవింద

308078611

దానికి help చేస్తుందా లేక నాకు కీడు చేస్తుందా? అని యీ విధమైన ప్రశ్నలు వేసుకొని ఛీ! యీ సంకల్పము నాకు అక్కరలేదు అని కొంత కాలము తీసుకోండి. Time is every thing. మనము తొందర పడకూడదు. ఎందుకంటే కీర్తి రావాలంటే క్రమక్రమేణా వస్తుంది. కానీ అపకీర్తి కావాలంటే వుప్పెనలా వుట్టిపడి పోతుంది. అపకీర్తి చాలా త్వరగా వస్తుంది. కీర్తి కావాలంటే నిదానముగా వస్తుంది. కనుక కాలాన్ని మనము వ్యర్థము చేయకూడదు. కాలము చాలా ప్రధానమైనది. ఇది కూడా సంకల్పములలో చేరినది. కాలము నీకోసం ఆగదు. నిన్ను అనుసరించదు. నీవే కాలాన్ని అనుసరించాలి. కాలము ఒక అద్దము వంటిది. అందమైన ముఖమైనా, వికారమైన ముఖమైనా నీ ప్రతిబింబమునే అద్దము చూపిస్తుంది. కనుక మనము మంచి చేసినా, చెడ్డ చేసినా యీ కాలమనే అద్దములో కనుపిస్తుంది. కనుక మంచి చేసి, మంచిని చూచి, మంచిగా వుండి మన జీవితాన్ని ఆదర్శవంతముగా యితరులకు అందించాలని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను.

ఈ తులసీదాసు విషయము యింకా వుంది. ఆ భార్య పశ్చాత్తాపములో యెట్లా మారిపోయిందో తెలుసునా? భర్తను సక్రమమైన మార్గములో పెట్టినానని తృప్తిపడిపోయింది. 'అయ్యో కోపంలో నేనిట్లా అనేశాను. ఆయనను సన్యాసిని చేసుకుంటినే నేనింక యెట్లావుండేది' అని యీ విధముగా విరక్తి చెందలేదు. అతనికి మంచి మార్గము చిక్కింది. అదే నాకు చాలా సంతోషము! అని భార్యకూడా ముందు ముందు యెంతో ఆదర్శవంతమైనదిగా తయారైంది.

ఒకానొక సమయంలో చిత్రకూట పర్వతముపై రామజన్మ దినం కోసము అందరు గ్రామస్థులు వెళ్లారు. వారితోబాటు భార్యకూడా వెళ్లింది పాపం చూడడానికని. వెళ్లి దూరంగా కూర్చొని వుంది. స్త్రీ పురుషులనే భేదము దేహానికేగాని హృదయానికి లేదు. మంచి చెప్పితే స్త్రీ అయినా పెద్దగురువుగా మారిపోతుంది. వాళ్లను హీనముగా మనము చూడకూడదు. అందరిలో చూచాడు భార్యను. అక్కడకు వెళ్లి భార్యకు సాష్టాంగ నమస్కారము చేశాడు. 'అవ్వా! నీ వుపదేశము వల్లనే నేనీస్థితికి రాగలిగాను. నీవు నాకు మొదటి గురువు' అన్నాడు. అప్పుడు భార్యకూడా 'ఏమిటి నాకు భర్త నమస్కారం చేస్తున్నాడని' వద్దండి వద్దండి అని చెప్పలేదు. ఏదో ఒక విధముగా మీరు పవిత్ర మార్గములో ప్రవేశించారు. ఇది భగవదేచ్ఛ. అయితే నేను ప్రశాంతముగా వున్నాను. నా చింతన మీరు చేయకండి. మీలో ఒక గొప్పగుణము వున్నది ఉన్నది. ఇంత జనంలో కూడ మీరు నన్ను చూచి నేనొక గురువుగా మీకు ఆ మాటలు

308078612

చెప్పానని ఆ కృతజ్ఞత మీకుండి. అదే గొప్పతనం అన్నది.

కనుక ప్రతి మానవునికి కృతజ్ఞతవుండాలి. ఇంకా యీ విధంగా చెప్పుకుంటూ పోతే కొన్నినెలలు చెప్పవచ్చు యీ తులసీదాసు రామాయణాన్ని. ఏదో చిన్న చిన్న విషయాలు మీకు అవసరమైనవి మాత్రమే చెప్పాను. ఇంకొక తూరి వచ్చినప్పుడు చాలా బాగా సంతోషముగా మాట్లాడి పోతాను.